Digital, tmedia.net.in

టీ-మీడియా

మెయిన్ ఎడిషన్

సామాజికం.. ప్రజల పక్షం...

www.tmedia.net.in

టీ మీడియా డిజిటల్ దశాబ్ది పత్రికలు - 2025 ANNIVERSARY Celebration

సంపుటి : 8
సంచిక : 295
పేజీలు : 3
గురువారం 27.05.2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



అట్టహాసంగా....

మహానాడు-2026 ప్రారంభం

- పార్టీ జెండా ఆవిష్కరించిన చంద్రబాబు
- ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు

టీ మీడియా ,మే 28, మంగళగిరి : తెలుగుదేశం పార్టీ పసుపు పండుగ మహానాడు హైబ్రిడ్ విధానంలో అట్టహాసంగా తొలి రోజు ప్రారంభమైంది. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో అధినేత చంద్రబాబు తెలుగుదేశం జెండా ఆవిష్కరించి, ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్, పొలిట్ బ్యూరో సభ్యులు, జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు .అమరవీరులకు నివాళులు: మరణించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు మహానాడు నివాళులర్పించింది. ప్రణవ్ గోపాల్ నివాళులర్పించే తీర్మానం ప్రవేశపెట్టారు. టీడీపీ అధినేత చంద్రబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్, పొలిట్ బ్యూరో సభ్యులు, జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యులు అమరవీరులకు నివాళులర్పించారు.

1875 క్లస్టర్ల నుంచి వేలాదిమంది కార్యకర్తలు ఈసారి మహానాడును హైబ్రిడ్ విధానం ద్వారా వీక్షించనున్నారు. ముఖ్య నాయకుల స్పీచ్‌లను హైబ్రిడ్ విధానంలో 175 నియోజకవర్గాల నేతలు, కార్యకర్తలు ఈసారి ఆన్‌లైన్‌లోనే వీననున్నారు. దానికి సంబంధించి పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి అన్ని ఏర్పాట్లు చేశారు.మహానాడు అంటే కార్యకర్తల పండుగ అని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రారంభమైన మహానాడు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ "వర్చువల్ వల్ల వాహనాల జోష్ తగ్గిందే కానీ మీలో జోష్ తగ్గలేదు. క్లస్టర్ల నుంచి లక్షలాది మంది పాల్గొన్నారు. మారింది మీటింగ్ విధానమే, మహానాడు విధానాలు కాదు. మహానాడు అన్ని అంశాలపై చర్చించుకుందాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనను పరిచయం చేసింది టీడీపీ' అని వెల్లడించారు.

లోకేశ్ పోస్ట్

మహానాడు సందర్భంగా భారీ ప్రకటన అంటూ లోకేశ్ పోస్ట్ పెట్టడంతో రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తన తొలి మహానాడు సందర్భంగా భారీ ప్రకటన ఉండనున్నట్లు లోకేశ్ ఎక్స్?లో పోస్ట్? పెట్టారు .తెలుగుదేశం మహానాడుకు రికార్డు స్థాయిలో విశేష స్పందన వస్తోంది. అంచనాలు మించి వర్చ్యువల్ మహానాడుకు నాయకులు, కార్యకర్తల హాజరయ్యారు. 1864 క్లస్టర్ ల నుంచి 3.84 లక్షల మంది పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ప్రసంగం సమయం, లోకేష్ ప్రసంగం సమాయానికి రిజిస్ట్రేషన్లు 3.84 లక్షలకు చేరుకున్నాయి.తెలుగుదేశం పార్టీ తొలిరోజు మహానాడు విజయవంతంగా ముగిసింది. తొలి రోజు మహానాడులో వివిధ తీర్మానాలపై 48 మంది నేతలు మాట్లాడారు. నాయకులు పార్టీకి తొలిరోజు దాదాపు రూ. 12 కోట్ల విరాళం ఇచ్చారు. వేమిరెడ్డి దంపతులు రూ.5 కోట్లు ఇచ్చారు. మహానాడులో రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ రూ.1.5 కోట్లు విరాళం ఇచ్చారు. బీసీ జనార్దన్ రెడ్డి, భాష్యం రామకృష్ణ, మాగుంట శ్రీనివాస రెడ్డి రూ.కోటి చొప్పున విరాళం ఇచ్చారు. మహానాడులో తొలిసారి ట్రాన్స్ జెండర్?కు మాట్లాడే అవకాశం పార్టీ కల్పించింది. మహానాడు వేదికగా ఎమ్మెల్యే గళ్లా మాధవి పీఏ ట్రాన్స్?జెండర్ వర్షిణీ ప్రసంగించారు. పార్లమెంట్ బిల్లుతో సంబంధం లేకుండా వచ్చే ఎన్నికల్లో 33శాతం సీట్లు మహిళలకు కేటాయిస్తామన్న లోకేష్ ప్రకటన సర్వత్రా చర్చనీయాంశమైంది.

మహిళలకు గౌరవం, ఆత్మస్థైర్యాన్ని ఇచ్చిన పార్టీ

మహిళలను గౌరవించడం, మహిళలకు అవకాశం కల్పించడం, మహిళలకు ఆత్మస్థైర్యం ఇచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని మహిళ నేతలు స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమంలో మహిళా సాధికారతపై మహిళ నేతలు మాట్లాడుతూ మహిళ అంటే ఒక వ్యక్తి కాదు, ఒక శక్తి, కుటుంబానికి ధైర్యం, సమాజానికి స్ఫూర్తి అని నమ్మింది మన తెలుగుదేశం పార్టీనేనని గుర్తు చేశారు.

మహిళ బలపడితే కుటుంబం బలపడుతుంది

భారత ప్రజాస్వామ్య చరిత్రలో మహిళా సాధికారతకు 'నారీ శక్తి వందన్ అధినియం' (చట్టసభల్లో 33% మహిళా రిజర్వేషన్) ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని మహిళ నేతలు అభిప్రాయపడ్డారు. ఇది కేవలం సంఖ్యాపరమైన మార్పు కోసం తెచ్చింది కాదు, దేశ విధానాల్లో మహిళల స్వరం బలంగా వినిపించేందుకు రాజకీయ నిర్ణయాల్లో వారికి సమాన భాగస్వామ్యం కల్పించేందుకు తెచ్చిన గొప్ప సంస్కరణ అని గుర్తు చేశారు.

సిద్ధరామయ్య రాజీనామా!

- మే30న కర్ణాటక కొత్త సీఎం ప్రమాణ స్వీకారం?

టీమీడియా ,మే 27, ఢిల్లీ బ్యూరో : కర్ణాటకలో నాయకత్వ మార్పు దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. మంగళవారం దిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీతో కర్ణాటక సీఎం సిద్దరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ సమావేశమైన తర్వాత పరిణామాలు వేగంగా మారిపోతున్నాయి. సీఎం సిద్దరామయ్య గురువారం రాజీనామా చేస్తారని విస్తృత ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో సిద్దరామయ్య గురువారం గవర్నర్‌ను సమయం కోరడం, నాయకత్వ మార్పుపై అప్పుడే మాట్లాడతానని చెప్పడం ప్రాధాన్యం సంతరించుకుంది. కాగా మే 30న కొత్త సీఎం ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు కాంగ్రెస్ వర్గాల సమాచారం.

శివకుమార్‌తో ఆల్పాహార సమావేశం

మంగళవారం దిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీతో జరిగిన భేటీలో నాయకత్వ మార్పుపై అసలు చర్చే జరగలేదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ స్పష్టంగా చెప్పినప్పటికీ మార్పు దిశగా అడుగులు పడుతున్నాయి. ముఖ్యమంత్రి సిద్దరామయ్య గురువారం కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోత్ అపాయింట్‌మెంట్ కోరినట్లు సీఎంఓ వర్గాలు తెలిపాయి. కాంగ్రెస్ వర్గాల సమాచారం ప్రకారం సిద్దరామయ్య తన రాజీనామాను గవర్నర్ గెహ్లోత్‌కు సమర్పించే అవకాశం ఉంది. సిద్దరామయ్య తన అధికారిక నివాసం 'కావేరి'లో గురువారం ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, ఇతర మంత్రివర్గ సహచరులతో అల్పాహార సమావేశం నిర్వహించనున్నారు. మాజీ ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా బెంగళూరులోని విధాన సౌధలో ఆయనకు సీఎం నివాళులు అర్పించారు. తర్వాత సీఎం మార్పునకు సంబంధించి అడిగిన ప్రశ్నలపై గురువారమే మాట్లాడతానని సిద్దరామయ్యచెప్పారు.

విడివిడిగా కలిసిన నేతలు

దిల్లీలో మంగళవారం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతలు సిద్దరామయ్య, శివకుమార్‌లతో విడివిడిగా సమావేశయ్యారు. వారితో సుదీర్ఘ చర్చలు జరిపారు. ఈ సందర్భంగా పదవి నుంచి తప్పుకోవాలని సిద్దరామయ్యను అధిష్టానం కోరినట్లు సమాచారం. సిద్ధరామయ్యకు రాజ్యసభ స్థానం, కేంద్ర స్థాయిలో కీలక పాత్ర ఇవ్వజూపినట్లు వచ్చాయి. అయితే రాజ్యసభ ఎన్నికలు, కర్ణాటక శాసనమండలి ఎన్నికల గురించే చర్చించినట్లు సమావేశం తర్వాత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ చెప్పారు. నాయకత్వ మార్పు గురించి కాదని చెప్పారు.

చెరోసగం రోజులు పాలిద్దాం!

గతేడాది కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్ల పదవీ కాలం పూర్తి చేసుకున్నప్పటి నుంచి నాయకత్వ మార్పుపై ఊహాగానాలు మొదలయ్యాయి. గత 18 నెలలుగా డీకే శివకుమార్ అనుచరులు ఆయన ముఖ్యమంత్రి బాధ్యతలు చేపడతారని చెబుతున్నారు. ఇదేసమయంలో కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు సీనియర్ కాంగ్రెస్ నేత జి. పరమేశ్వరకు సీఎంగా అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. కాంగ్రెస్ కర్ణాటక వ్యవహారాల బాధ్యుడు రణదీప్ సూర్జేవాలా బెంగళూరులో కాంగ్రెస్ నాయకులతో సమావేశమై నాయకత్వ మార్పుపై స్పష్టత ఇచ్చే అవకాశముందని సమాచారం.

కాంగ్రెస్‌పై బీజేపీ విమర్శలు

మూడేళ్లుగా కర్ణాటకలో ప్రభుత్వం సుపరిపాలన అందించడంలో విఫలమైనట్లు అర్థం చేసుకుని సీఎం సిద్దరామయ్యను మార్చాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయం తీసుకుందని బీజేపీ విమర్శించింది. తదుపరి ముఖ్యమంత్రి ఎవరైనప్పటికీ రాష్ట్రంలో మధ్యంతర ఎన్నికలు జరుగుతాయని, దీన్ని ఎవరూ ఆపలేరని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు విజయేంద్ర జోస్యం చెప్పారు. శివమొగ్గలో విలేకరుల మాట్లాడిన విజయేంద్ర అసలు సమస్య సీఎం ఎవరు అవుతారనేది కాదని రాష్ట్ర పరిపాలన గురించి అని అన్నారు. రాష్ట్రంలో అంతర్గత కలహాల కారణంగా పరిపాలన పూర్తిగా కుప్పకూలిందని ఆరోపించారు. సిద్ధరామయ్య హయాంలో వాల్మీకి డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ముడా సైట్ కేటాయింపుల వంటి కోట్లాది రూపాయల కుంభకోణాలు జరిగాయని ఆరోపించారు. దక్షిణ భారతదేశంలోని ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే, సిద్ధరామయ్య రాష్ట్రాన్ని రూ.10 లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టారని మండిపడ్డారు.

పుట్టుక, ప్రయాణం, ప్రస్తానం అన్నీ అద్భుతాలే

- ముఖ్యమంత్రి చంద్రబాబు

టిమీడియా ,మే 27, అమరావతి బ్యూరో : మహానాడు అంటే కార్యకర్తల పండుగ అని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రారంభమైన మహానాడు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ "వర్చువల్ వల్ల వాహనాల జోష్ తగ్గిందే కానీ మీలో జోష్ తగ్గలేదు. క్లస్టర్ల నుంచి లక్షలాది మంది పాల్గొన్నారు. మారింది మీటింగ్ విధానమే, మహానాడు విధానాలు కాదు. మహానాడు అన్ని అంశాలపై చర్చించుకుందాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనను పరిచయం చేసింది టీడీపీ' అని వెల్లడించారు. తెలుగుదేశం పుట్టుక, ప్రయాణం, ప్రస్తానం అన్నీ అద్భుతాలేనని చంద్రబాబు అన్నారు. జాతీయ జెండా దేశానికి గౌరవం, పసుపు జెండా తెలుగువారి ఆత్మవిశ్వాసం అని, పసుపు జెండా చూస్తే ధైర్యం, నమ్మకం, భరోసా కలుగుతుందన్నారు. తెలుగుదేశంపై ప్రజల అభిమానం, ఆదరణ శాశ్వతమన్నారు. నిరంతరం ప్రజాస్వామ్యం కోసం ఎన్నో పోరాటాలు చేశామన్నారు. అరెస్టులు, వేధింపులు ఎన్ని జరిగినా ప్రజా పోరాటాలు ఆపలేదని, చంపేస్తామని బెదిరించినా జై తెలుగుదేశం అంటూ ప్రాణాలు వదిలిపెట్టిన వీరులున్న పార్టీ టీడీపీ అని చంద్రబాబు పునరుద్ఘాటించారు. చంద్రయ్య, నందం సుబ్బయ్య వంటి కార్యకర్తల బలిదానాలు పార్టీ ఎన్నటికీ మర్చిపోదన్నారు.

యువత కోసమే

ఒకప్పుడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై మాట్లాడ్డం కానీ ఇప్పుడు గేర్ మార్చి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై మాట్లాడుతున్నామన్నారు. నాడు ఒక్క ఐటీనే యువత తల రాత మార్చిందని గుర్తు చేశారు. తలసరి ఆదాయం, జీవన ప్రమాణాలు పెరిగాయన్నారు. ఏఐ, క్వాంటమ్, డేటా సెంటర్లు వంటివన్నీ రాష్ట్రానికి వస్తున్నాయని పేర్కొన్నారు. 23 నెలల్లో రూ. 23 లక్షల కోట్ల పెట్టుబడులు, 23 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయని, ఎంవోయూలన్నీ పూర్తయితే ఇది సాధ్యమేనని చంద్రబాబు అన్నారు. ఏ ఆలోచన చేసినా, ఏ సంస్కరణ చేసినా యువత కోసమేనని చంద్రబాబు స్పష్టం చేశారు. సాధారణ రైతు బిడ్డ నుంచి ప్రతిఒక్కరికి ఐటీ రంగంలో అవకాశాలు వచ్చాయన్నారు. ఐటీ రంగంలో మన బిడ్డలు సాధించిన విజయాలు చూస్తే ఆనందంగా ఉందన్న చంద్రబాబు, నాటి విజన్ 2020 - నేటి స్వర్ణాంధ్ర 2047 యువత కోసమేనన్నారు. యువగళంలో ఇచ్చిన హామీల కంటే అధికంగా అమలు చేస్తామని వివరించారు.

మహానాడు కాదది.. దగానాడు

- మాజీ మంత్రి రోజా వ్యాఖ్య

టీ మీడియా ,మే 28, అమరావతి : తెలుగుదేశం పార్టీ రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న మహానాడు పై మాజీ మంత్రి రోజా సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయకుండా మహానాడులో గొప్పలు చెప్పుకుంటున్నారని, అది మహానాడు కాదు.. దగానాడుఅని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి సర్కార్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై జూన్ 4 నుంచి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. తాడేపల్లిలో మీడియాతో ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ప్రజలకు ఎలాంటి మేలు చేయలేదని ఆరోపించారు. సూపర్ సిక్స్, సూపర్ హిట్ ఎలా అయిందో చెప్పాలని డిమాండ్ చేశారు.వైఎస్ జగన్ చేసిన అభివృద్ధిని క్రెడిట్ చోరీ చేస్తున్నారని విమర్శించారు. మహానాడులో వేదికపై స్త్రీ శక్తి పెట్టుకుని టీడీపీ దగానాడు అని పెట్టుకోవాలని ఎద్దేవా చేశారు. 18 ఏండ్లు నిండిన యువతికి ప్రతి నెలా రూ.15 వందలు ఇస్తామన్న బాబు ఇప్పటి వరకు ఒక్క పైసా ఇవ్వలేదని ఆరోపించారు.అమ్మ ఒడి పథకంలో 20 లక్షల మంది లబ్దిదారుల పేర్లను తొలగించారని అన్నారు. నారా లోకేష్ విద్యా శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేశారని ఆరోపించారు. కూటమి నాయకులు నిద్ర లేచినప్పటి నుంచి పడుకునేంత వరకు వైసీపీ నాయకుడు జగన్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు.

అన్నాడీఎంకే వర్గాల మధ్య సయోధ్య

- పిటిషన్లను ఉపసంహరణ
- షణ్ముగం ఎందుకు రాలేదు?

టిమీడియా ,మే 27, ఢిల్లీ బ్యూరో : అన్నాడీఎంకేలో ఈపీఎస్?, వేలుమణి, షణ్ముగం వర్గాల మధ్య విభేదాలు కొనసాగుతున్న వేళ కీలక పరిణామం జరిగింది. ఇంతకు ముందు ఈ రెండు వర్గాలు ఒకరికి ఒకరు వ్యతిరేకంగా దాఖలు చేసిన పిటిషన్లను వెనక్కు తీసుకున్నారు. దీంతో వీరి మధ్య మళ్లీ సయోధ్య కుదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి.అంతకుముందు ఎస్?పీ వేలుమణి, సీవీ షణ్ముగం నేతృత్వంలోని వర్గం, ఈపీఎస్ వర్గానికి వ్యతిరేకంగా, తమిళనాడు అసెంబ్లీ స్పీకర్?కు ఒక లేఖను సమర్పించింది. అందులో అన్నాడీఎంకేకు ఒక కొత్త శాసనసభాపక్ష నేతను, చీఫ్? విప్?ను నియమించాలని స్పీకర్? జేసీడీ ప్రభాకరన్?ను కోరింది. మరోవైపు పార్టీ జనరల్ సెక్రటరీ ఎడప్పాడి కె.పళనిస్వామి (ఈపీఎస్?) నేతృత్వంలోని వర్గం తిరుగుబాటు ఎమ్మెల్యేలపై 'ఫిరాయింపు నిరోధక చట్టం' కింద చర్యలు తీసుకోవాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేసింది. అయితే తాజా ఈ రెండు వర్గాలు వాటిని అధికారికంగా వెనక్కు తీసుకున్నాయి. ఎస్?పీ వేలుమణి-షణ్ముగం నేతృత్వంలోని వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు, ఎడప్పాడి కె.పళనిస్వామితో సమావేశమైన తర్వాత ఈ కీలక పరిణామం జరిగింది. ఈ సందర్భంగా వారు ఈపీఎస్?కు క్షమాపణ తెలుపుతూ ఓ లేఖను సమర్పించారు.

వాస్తవానికి ఈ రోజు వేలుమణి సుమారు 13 మంది ఎమ్మెల్యేలతో కలిసి ఈపీఎస్? దగ్గరకు వచ్చారు. అయితే ఈ సమావేశానికి సీనియర్ నేత సీవీ షణ్ముగం రాకపోవడం అందరి దృష్టిని ఆకర్షించింది. అయితే ఆయన కూడా తమతోనే ఉన్నారని వేలుమణి స్పష్టం చేశారు. "మేము షణ్ముగం ఆఫీస్ నుంచే ఇక్కడికి (పళనిస్వామిని కలవడానికి) వచ్చాం. కాబట్టి మేమంతా కలిసికట్టుగానే ఉన్నాం" అని అన్నారు. ఆ తర్వాతా అన్నాడీఎంకే ఎమ్మెల్యేలు అసెంబ్లీ స్పీకర్? దగ్గరకు వెళ్లి, తామంతా అసెంబ్లీలో ఒకే పార్టీగా పనిచేస్తామంటూ ఒక లేఖను సమర్పించారు. తనను పార్టీ విప్?గా గుర్తించాలని కోరుతూ గతంలో తాను స్పీకర్?కు రాసిన లేఖను విజయభాస్కర్ వెనక్కి తీసుకున్నారు. దీనితో అన్నాడీఎంకే సభ్యులు సమర్పించిన లేఖపై తన నిర్ణయాన్ని గురువారం ప్రకటిస్తానని స్పీకర్? తెలిపారు.

భూ భారతిలో ఎలాంటి మార్పులు చేయలేదు

● పెద్దషాపూర్ భూములపై కలెక్టర్ వివరణ

టి మీడియా, మే 27, రంగారెడ్డి : రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పెద్దషాపూర్ గ్రామ పరిధిలోని 94.28 ఎకరాల భూములకు సంబంధించి భూ భారతి పోర్టల్లో ఎలాంటి మార్పులు చేర్పులు చేయలేదని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ భూముల వివాదంపై బీఆర్?ఎస్? పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు పలు ఆరోపణలు చేయగా ఈ వివాదానికి సంబంధించి ఇప్పటి వరకు ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని, హైకోర్టు స్టేటస్ కో ఉత్తర్వులు పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్ వివరించారు. న్యాయ సలహా తీసుకొనే ముందుకు వెళ్తామని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వివాదానికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పెద్దషాపూర్ గ్రామ పరిధిలో కొత్తగా సర్వే నంబర్లు 172 నుంచి 183లలో 170 ఎకరాల మేర భూములు ఉండగా అవి పట్టా భూములుగా రికార్డుల్లో ఉన్నాయి. రాజేంద్రనగర్ డివిజన్‌కు చెందిన ల్యాండ్ రిఫార్మ్స్ ట్రైబ్యునల్ (రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో)) కొన్ని సర్వే నంబర్లలోని వాటిని సీలింగ్ మిగులు భూములుగా తేల్చారు. సర్వే నంబర్లు 174 (7.73 ఎకరాలు), 175 (11.54), 176 (9.91), 177 (4.63), 178 (10.70), 182

(10.68), 183 (10.33), 154 (9.45) లలోని 74.97 ఎకరాలను స్వాధీనం చేసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ భూములు ప్రస్తుతం నిషేధిత జాబితా అంటే (22 ఎ)లో నమోదు అయ్యాయి. సర్వే నంబర్లు 172 నుంచి 177, 179, 180, 182లలో ఉన్న 94.28 ఎకరాలపై పట్టాదారు పాసుపుస్తకాలు జారీ చేయకపోవడం చట్ట విరుద్ధమంటూ నవాబ్ మొహమ్మద్ యూసుఫుద్దీన్ ఖాన్, నవాబ్ వజీయుద్దీన్ ఖాన్ (లేట్) కుమారుడితోపాటు మరో నలుగురు తెలంగాణ హైకోర్టులో రిట్ పిటిషన్ వేశారు. ఈ రిట్ పిటిషన్‌పై 2025, జనవరి 21న న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. 2017, మార్చి 13న సంబంధిత తహసీల్దార్ సమర్పించిన నివేదిక అమలు విషయంపై పిటిషనర్ల ఇచ్చిన వినతి పత్రంపై తగిన నిర్ణయం తీసుకోవాలని సూచనలు చేసింది. హైకోర్టు ఆదేశాల ప్రకారం 2025, మే 2న రిట్ దాఖలు చేసిన పిటిషనర్లకు వారు చెబుతున్న హక్కులను సమర్థించే ఆధారాలు సమర్పించాలని తహసీల్దార్?కు మెమో జారీ చేశారు. ఐదో తేదీన వారు సంబంధిత డాక్యుమెంట్లను సమర్పించారు. మే 27న తహసీల్దార్ అన్ని పక్షాలకు నోటీసులు అందించారు. ఆధారాలను సమర్పించాలని కోరగా పలువురి నుంచి వినతులు, అభ్యంతరాలు వచ్చాయి. 2025, ఏప్రిల్ 6న రిట్ పిటిషన్‌కు సంబంధించి న్యాయస్థానంలో ధిక్కరణ కేసు దాఖలైంది. శంషాబాద్ తహసీల్దార్ నవాబ్ మొహమ్మద్ యూసుఫుద్దీన్ ఖాన్ తదితరులను 2026, ఫిబ్రవరి 28న 94.28 ఎకరాలకు యజమానులుగా పేర్కొన్నారు. అనంతరం ఓంకార్ కారియర్స్ అండ్ మూవర్స్ ప్రైవేటు లిమిటెడ్, ఇతరులు హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేయడంతో 2026, ఏప్రిల్, 16న హైకోర్టు ఆ భూములపై స్టేటస్ కో ఉత్తర్వులను జారీ చేసింది. ప్రస్తుతం కోర్టు ధిక్కరణ కేసు జూన్ 12న విచారణకు రానుంది. 2026, ఫిబ్రవరి 28న ఎమ్మార్వో జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం భూ భారతి పోర్టల్లో మార్పులేవీ జరగలేదని, న్యాయ కోవిదుల సలహా తీసుకొని హైకోర్టుకు వేసవి సెలవులు పూర్తయిన వెంటనే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ నారాయణ రెడ్డి వివరించారు.

రాష్ట్రంలో అకాల వర్షాలు

● వాతావరణ శాఖ

టిమీడియా ,మే 27, హైదరాబాద్ బ్యూరో : తెలంగాణ రాష్ట్రంలో కొద్ది రోజుల నుంచి పగటి పూట భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. సాయంత్ర సమయంతో మాత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కాస్త ఉపసమనాన్ని కలిగిస్తున్నాయి. దీంతో రాష్ట్రంలో విభిన్న వాతావరణ పరిస్థితులు నెలకొంటున్నాయి. ఒక వైపు మండుతున్న ఎండల వల్ల ప్రజలు వడదెబ్బకు గురవుతుంటే, మరోవైపు అకాల వర్షాల కారణంగా చేతికి వచ్చిన పంటలు నేలపాలై రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దీంతో వాతావరణం పరిస్థితులు ఎలా ఉండనున్నాయో అని రైతులు, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం రాత్రి వానలు బీభత్సాన్ని సృష్టించాయి. వరుణుడు దాటికి రైతుల బతుకులు అతలాకుతలం అయ్యాయి. రాగల నాలుగైదు రోజుల పాటు అకాల వర్షాలు : తెలంగాణ రాష్ట్రంలో అనేక చోట్ల వడగండ్లతో కూడిన ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. వేడిగా ఉన్న భూభాగం మీదకు తేమ గాలులు ప్రవేశించడం వల్ల అకాల వర్షాలు కురుస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. వీటినే వేసవికాలంలో కురిసే ప్రీ మాన్‌సూన్ జల్లులంటారని పేర్కొంది. రాగల నాలుగైదు రోజుల పాటు అకాల వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారి శ్రీనివాస్‌రావు తెలిపారు. ఇవాళ ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో ఉరుములు మెరుపులు ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నాయని తెలిపారు. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలను జారీ చేసినట్లు చెప్పారు. అకాల వర్షాలు కురుస్తున్నప్పటికీ ఉష్ణోగ్రతల్లో పెద్దగా మార్పు ఉండదని వాతావరణ కేంద్రం వివరించింది. ఇవాళ,

రేపు ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాలోని కొన్నింటికీ రెడ్ అలర్ట్ జారీ చేశామని వాతావరణ శాఖ అధికారి శ్రీనివాస్ రావు వివరించారు. చిరు జల్లుల వాతావరణం కొనసాగుతోంది : వేసవి కాలంలో భూభాగం బాగా వేడెక్కి 40 నుంచి 45 డిగ్రీల ఉష్ణోగ్రత ఉన్నప్పుడు అదే సమయంలో విండ్ డైరెక్షన్?లో మార్పులు వచ్చి తేమ గాలులు సముద్ర ప్రాంతం నుంచి భూ ప్రాంతాన్ని ప్రవేశించినప్పుడు మధ్యాహ్న సమయంలో క్యుములోనింబస్ మేఘాలు ఏర్పడుతుంటాయని శ్రీనివాస్ రావు అన్నారు. దీంతో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు, పిడుగుపాటు, వడగండ్ల వాతావరణం ఉంటుందని తెలిపారు. గత నాలుగైదు రోజుల నుంచి తెలంగాణలో హీట్ వేవ్ వాతావరణం ఉత్తర, తూర్పు తెలంగాణలో కొనసాగుతోంది. దక్షిణ, పశ్చిమ తెలంగాణలో చిరు జల్లుల వాతావరణం కొనసాగుతోందని వివరించారు.

పాఠశాలల సమస్యలను పరిష్కరించాలి :ఏబీవీపీ

టీ మీడియా, మే 27, పెబ్బేరు : పట్టణంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) పెబ్బేరు శాఖ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత, ఉపాధ్యాయుల ఖాళీలు తగిన విద్యా సామగ్రి లేకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైన మొదటి రోజునే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోట్‌బుక్స్ స్కూల్ యూనిఫామ్‌లు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని తెలిపారు విద్యార్థులు విద్యాభ్యాసంలో ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని సౌకర్యాలను ముందుగానే సిద్ధం చేయాలని సూచించారు ముఖ్యంగా పేద గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు అలాగే ప్రైవేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత సీట్లు కేటాయించే విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు విద్యా హక్కు చట్టం ప్రకారం పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించాల్సిన బాధ్యత ప్రైవేట్ పాఠశాలలపై ఉందని గుర్తుచేశారు కానీ అనేక ప్రైవేట్ పాఠశాలలు ఈ నిబంధనలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నాయని ప్రభుత్వం వెంటనే తనిఖీలు నిర్వహించి చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని కోరారు ఫీజు నియంత్రణ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేసి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు: జిల్లా ఎస్పీ

టీ మీడియా, మే 27, వనపర్తి బ్యూరో : త్యాగం, సహనం, సోదరభావానికి ప్రతీకైన బక్రీద్ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలి వనపర్తి జిల్లా ప్రజలకు, ముఖ్యంగా ముస్లిం సోదర సోదరీమణులకు జిల్లా ఎస్పీసునిత రెడ్డి బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగం, ప్రేమ, దయ, సోదరభావం వంటి గొప్ప మానవీయ విలువలను చాటిచెప్పే పవిత్రమైన పర్వదినమని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ పండుగను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి సుఖసంతోషాలతో, ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. జిల్లాలో బక్రీద్ వేడుకలు శాంతియుత వాతావరణంలో, పరస్పర గౌరవభావంతో నిర్వహించుకోవాలని సూచించారు. సామాజిక ఐక్యతను కాపాడుతూ, పరస్పర సహకారంతో పండుగను విజయవంతంగా జరుపుకోవాలని కోరారు. పండుగ సందర్భంగా ప్రజల భద్రత కోసం జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ఎటువంటి అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీసు అధికారులకు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు.

డాగ్ స్క్వాడ్ ను పరిశీలించిన

--జిల్లా ఎస్పీ సునిత రెడ్డి

టీ మీడియా, మే 27, వనపర్తి బ్యూరో : వనపర్తి జిల్లా పోలీసు శాఖలో డాగ్ స్క్వాడ్ విభాగానికి చెందిన ట్రాకర్ "లైకా" గత పదేళ్లుగా జిల్లాలో జరిగిన ఎన్నో మర్డర్, దొంగతనం ఇతర క్లిష్ట కేసుల విచారణలో కీలక పాత్ర పోషించి పోలీసుశాఖకు విశేష సేవలు అందించిందని జిల్లా ఎస్పీసునిత రెడ్డి తెలిపారు. డాగ్ స్క్వాడ్ విభాగానికి చెందిన ట్రాకర్ "లైకా" అనారోగ్యానికి గురైనందున ఎస్పీ ఆదేశాల మేరకు హైదరాబాద్ మోయినాబాద్ లోని పోలీసు వెటర్నరీ ఆసుపత్రిలో ఐదు రోజులపాటు ప్రత్యేక చికిత్స అందించారు. చికిత్స అనంతరం బుధవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో లైకా ఆరోగ్య పరిస్థితిని ఎస్పీ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డాగ్ హ్యాండ్లర్‌కు లైకాను మరింత జాగ్రత్తగా చూసుకోవాలని, సమయానికి ఆహారం, మందులు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి అదనపు ఎస్పీ, రాజేష్ మీనా, డిసిఆర్బి డిఎస్పీ, బాలాజీ నాయక్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్ లు ఉన్నారు.

అప్పుల బాధతో కౌలు రైతు మృతి

పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

టీ మీడియా ,మే 28, ఆత్మకూరు: మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం డోకర్ గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన నలుగురు చనిపోయిన ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి .నర్సింహులు కుటుంబం మొత్తం ప్రాణాలు కోల్పోవడం పట్ల దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే సంతాపం తెలియజేశారు. దేవరకద్ర మండలం డోకూర్ గ్రామానికి చెందిన కౌలు రైతు నర్సింహులు అప్పుల బాధతో తన ఇద్దరు పిల్లలు,భార్యతో సహా ఆత్మహత్య చేసుకున్న ఘటనపై మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దేవరకద్ర నియోజకవర్గానికి చెందిన రైతు అప్పుల బాధతో చనిపోయిన వార్త తెలియగానే తీవ్ర ఆవేదనకు లోనయ్యారు. తమ నియోజకవర్గానికి చెందిన రైతు ఈ విధంగా ఆత్మహత్య చేసుకోవడం ఎంతగానో కలిచివేసిందన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ మార్చురీ వద్ద బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,వారికి ధైర్యం చెప్పారు. చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

అర్ధరాత్రి భారీ వర్షం.. తడిసిన ధాన్యం

తిమ్మాజిపేటలో అత్యధికంగా 88 మి.మీ నమోదు

టి మీడియా, మే 27,నాగర్‌కర్నూల్: నాగర్‌కర్నూల్ జిల్లాలో మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు భారీ వర్షం కురిసింది. పలుచోట్ల ఈదురుగాలులతో కూడిన వర్షం పడటంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ఆయా నియోజకవర్గాల్లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో విక్రయించేందుకు తీసుకువచ్చిన వరి మొక్కజొన్న ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. ఆయా వరి కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం రక్షణ కొరకు ఏర్పాటు చేసే టార్పాలిన్లు సరిపడా లేకపోవడంతో అర్ధరాత్రి కురిసిన వర్షానికి తడిసిపోయిందని రైతులు వాపోతున్నారు. మరోపక్క రైస్ మిల్లర్లు తరుగు ప్రేమ వంటి సాకులు చూపి వాహనంలోని ధాన్యాన్ని దింపుకోవడం లేదని రైతులు మండిపడుతున్నారు. అధికారులు విడుదల చేసిన నివేదిక ప్రకారం తిమ్మాజిపేట మండల కేంద్రంలో అత్యధికంగా 88 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అచ్చంపేటలో 47.8 మి.మీ, కల్వకుర్తి యెల్లికల్‌లో 46.3 మి.మీ, ఉప్పునూతల వెళ్ఘర్ లో 43.5 మి.మీ వర్షపాతం నమోదైంది. తెల్కపల్లి, వంగూరు, తాడూరు, నాగర్ కర్నూల్, బిజినపల్లి మండలాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. పలు గ్రామాల్లో రహదారులపై నీరు నిలిచిపోగా ఈదురు గాలుల కారణంగా భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగి తీవ్ర అంతరాయం ఏర్పడింది. అకాల వర్షంతో కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల వద్ద ఆరబోసిన ధాన్యం తడిసిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే ధాన్యం అమ్మకాల కోసం రోజుల తరబడి ఎదురుచూస్తున్న రైతులకు ఈ వర్షం మరింత నష్టాన్ని మిగిల్చింది. పలుచోట్ల ధాన్యం కుప్పలను టార్పాలిన్లతో కప్పి రక్షించే ప్రయత్నం చేశారు. ఈ వర్షాలు సాగుకు ఉపయోగకరమని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నప్పటికీ, తడిసిన ధాన్యం విషయంలో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

తరుగు పేరిట దోచుకుంటున్న వైనం

టీ మీడియా ,మే 27 ,పెబ్బేరు : పెబ్బేర్ మండలంలో గుమ్మడం పాత సుగూరు రంగాపురం పెబ్బేరు గ్రామాలలో పర్యటించి తడిసిన మొలకెత్తిన ధాన్యాన్ని పరిశీలించి రైతులను ఓదార్చి అధైర్య పడొద్దు అండగా ఉంటానని రైతులకు భరోసా ఇచ్చారు సకాలములో యూరియా లేక కరెంట్ సరఫరా లేక రైతు భరోసా లేకున్నా ఓర్చుకొని ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు కొనుగోలు లేక పడిగాపులు కాస్తూ రైతులు విలవిలాడుతున్నారని నిరంజన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అష్టకష్టాలు పడి ధాన్యం తరలిస్తే క్వింటాలుకు 10కిలోల తరుగు తీస్తూ రైతులను జలగల లాగ పీడిస్తున్నారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దుయ్యబట్టారు వెంటనే తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేసి వారంలోపల రైతులను ప్రభుత్వం ఆదుకోకపోతే రైతుల పక్షాన పోరాడుతాము నిరంజన్రెడ్డిహెచ్చరించారు. నిరంజన్ రెడ్డి వెంట వనం రాములు కర్రేస్వామి దిలీప్ రెడ్డి పెద్దింటి వెంకటేష్,జగన్నాథం నాయుడు ఎం.రాజశేఖర్ కృష్ణా రెడ్డి ఎద్దుల సాయి కుమార్ ఎల్లారెడ్డి గోవిందు

నాయుడు మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

పిల్లలను సంపులో, భార్యకు ఉరి,

-యజమాని ఆత్మహత్య

టిమీడియా ,మే 27, వనపర్తి : వనపర్తి జిల్లా ఘనపురం మండలం సలికలాపురంలో విషాద ఘటన చోటుచేసుకుంది. భార్య, ఇద్దరు పిల్లలను చంపి కుటుంబ యజమాని ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపింది. నరసింహ అనే వ్యక్తి తన ఇద్దరు పిల్లలు భార్యతో పాటు వనపర్తి జిల్లా సలికలాపురంలో నివసిస్తున్నారు. అతనిది వాస్తవానికి మహబూబ్?నగర్? జిల్లాలోని దేవరకద్ర మండలం దోకూర్ గ్రామం. సలికలాపురంలో ఓ మామిడి తోటను కౌలుకు తీసుకుని కుటుంబంతో పాటే అక్కడే ఉంటున్నారు.

అప్పుల బాధలు భరించలేక

అప్పు ఇచ్చినవారు ఇబ్బందులకు గురిచేస్తున్నారని, హోమ్ లోన్ బాధలు భరించలేకే ఆత్మహత్య చేసుకుంటున్నట్లు నరసింహ సెల్ఫీ వీడియోలో మరిన్ని వివరాలను చెప్పడం చూసిన వారిని కలచివేస్తుంది. అప్పు ఉన్నట్లు గోడపై రాయించి మరి తన ఇంటిని సీజ్ చేశారని నరసింహ తీవ్ర మానసిక కుంగుబాటుకు లోనైయ్యారు. ఇంట్లో ఉన్న బంగారు, వెండి ఆభరణాలను బలవంతంగా తీసుకెళ్లారని చెప్పారు.

నలుగురి ప్రాణాలు గాలిలో

ఈ నేపథ్యంలో కుటుంబం బతికి ఉంటే కష్టాలు తప్పవని భావించాడు. దీంతో కుమారుడు సాయినిహాల్, కుమార్తె సాయిశ్రీని ఇంటికి సమీపంలోని సంపులో పడేసి భార్య హేమలతకు ఉరి వేసి చంపేశాడు. అనంతరం అతడు పక్కనే ఉన్న చెట్టుకు ఉరి వేసుకుని ప్రాణాలు తీసుకున్నాడు. పిల్లలు పది, ఎనిమిదో తరగతి చదువుతున్నట్లు స్థానికులు తెలిపారు.

ముంద్రా తీరంలో 118కిలోల కొకైన్ స్వాధీనం

- విలువ రూ.1,150 కోట్లకుపైనే!

టిమీడియా ,మే 27, ఢిల్లీ బ్యూరో : మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై కేంద్ర దర్యాప్తు సంస్థలు మరో భారీ విజయాన్ని నమోదు చేశాయి. గుజరాత్‌లోని ముంద్రా తీరంలో జరిగిన సంయుక్త ఆపరేషన్‌లో ఇండియన్ కోస్ట్ గార్డ్ (ఐసీజీ), గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ (ఏటీఎస్) అధికారులు భారీ మొత్తంలో కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. సముద్ర మార్గం ద్వారా భారత్‌కు తరలిస్తున్న సుమారు 118 కిలోల కొకైన్‌ను పట్టుకున్నట్లు అధికారులు వెల్లడించారు. అంతర్జాతీయ మార్కెట్లో దీని విలువ దాదాపు రూ.1,150 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు. అధికారుల సమాచారం మేరకు, బ్రెజిల్ నుంచి సముద్ర మార్గంలో భారీగా డ్రగ్స్ రవాణా జరుగుతోందన్న విశ్వసనీయ సమాచారాన్ని గుజరాత్ ఏటీఎస్‌కు అందింది. ఎంవీ యూరప్ అనే కార్గో నౌక ద్వారా డ్రగ్స్‌ను భారత్‌కు తీసుకొస్తున్నట్లు గుర్తించారు. ఈ నౌక ముంద్రా తీరానికి సుమారు ఐదు నాటికల్ మైళ్ల దూరంలో లంగరు వేసి ఉందని అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే గుజరాత్ ఏటీఎస్ ఉన్నతాధికారులు అప్రమత్తమై ఇండియన్ కోస్ట్ గార్డ్‌తో కలిసి సంయుక్త ఆపరేషన్ చేపట్టారు. కోస్ట్ గార్డ్ ఇంటర్‌సెప్టర్ బోట్లలో ఏటీఎస్ సిబ్బందిని తీసుకుని ముంద్రా సముద్ర ప్రాంతానికి చేరుకున్నారు. అర్ధరాత్రి వేళల్లో నౌక వద్ద అనుమానాస్పద కదలికలను అధికారులు గమనించారు. కోస్ట్ గార్డ్ బోటును గుర్తించిన నౌక సిబ్బంది కొన్ని భారీ సంచులను సముద్రంలోకి విసిరేసినట్లు అధికారులు తెలిపారు. దీంతో వెంటనే అప్రమత్తమైన సంయుక్త బృందం ఆ సంచులు పడేసిన ప్రాంతానికి చేరుకుని గాలింపు చేపట్టింది. ప్రతికూల వాతావరణ పరిస్థితులు, తక్కువ విజిబిలిటీ ఉన్నప్పటికీ సముద్రంలో తేలుతున్న ఐదు సంచులను అధికారులు వెలికితీశారు. ఆ సంచులను తెరిచి పరిశీలించగా అందులో మొత్తం 118 ప్యాకెట్లు లభ్యమయ్యాయి. ఒక్కో ప్యాకెట్ సుమారు కిలో బరువు ఉన్నట్లు గుర్తించారు. డ్రగ్స్ డిటెక్షన్ కిట్‌తో పరీక్షించగా, అవి కొకైన్ అని నిర్ధారణ అయింది. మొత్తం స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాల బరువు 118.977 కిలోలుగా అధికారులు వెల్లడించారు.

ఈ ఆపరేషన్‌లో భాగంగా కొన్ని ఆధునిక ఎలక్ట్రానిక్ పరికరాలను కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సంచుల్లో నాలుగు యాపిల్ ఎయిర్ ట్యాగ్‌లు లభించగా, నౌకలోని స్టీరింగ్ గేర్ ప్రాంతంలో గార్మిన్ కంపెనీకి చెందిన రెండు జీపీఎస్ మ్యాప్-67ఐ శాటిలైట్ కమ్యూనికేటర్లు దాచినట్లు గుర్తించారు. వీటి ఆధారంగా డ్రగ్స్ తరలింపు మార్గాలు, అంతర్జాతీయ ముఠా కార్యకలాపాలపై మరింత సమాచారం సేకరిస్తున్నారు. దర్యాప్తులో భాగంగా నౌక సిబ్బందిని విచారించగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. తంజానియాకు చెందిన జుమా నాసిర్ ఒమర్ అనే వ్యక్తి, బ్రెజిల్ నుంచి కొకైన్‌ను రహస్యంగా నౌకలోకి తీసుకొచ్చినట్లు అంగీకరించినట్లు అధికారులు తెలిపారు. నౌకలోని మోటార్ రూమ్‌లో డ్రగ్స్‌ను దాచినట్లు విచారణలో వెల్లడించినట్లు చెప్పారు. భారత్‌లోని తమ హ్యాండ్లర్లకు ఈ సరుకును అందించాల్సి ఉందని నిందితుడు ఒప్పుకున్నట్లు సమాచారం. ఇదే సమయంలో మరో నిందితుడు న్గింగిటే నస్సోరో జుమానే పారిపోవడానికి సముద్రంలోకి దూకినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం అతడి కోసం కోస్ట్ గార్డ్ బృందాలు గాలింపు కొనసాగిస్తున్నాయి. ఈ కేసులో ఇప్పటికే జుమా నాసిర్ ఒమర్‌ను అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. అలాగే దిల్లీలో ఈ డ్రగ్స్‌ను స్వీకరించాల్సిన వ్యక్తులుగా గుర్తించిన కెల్విన్ చుక్వుమా, బ్యారుహంగా జేమ్స్‌లను కూడా గుజరాత్ ఏటీఎస్ అదుపులోకి తీసుకుంది. ఢిల్లీ పోలీసుల సహకారంతో ద్వారకా ప్రాంతంలో వారిని పట్టుకుని గుజరాత్‌కు తరలించినట్లు అధికారులు తెలిపారు. వీరిలో ఒకరు నైజీరియా, మరొకరు ఉగాండాకు చెందిన వారిగా గుర్తించారు. ఈ ఘటనపై ఇండియన్ కోస్ట్ గార్డ్, గుజరాత్ ఏటీఎస్, ఇతర కేంద్ర దర్యాప్తు సంస్థలు విచారణ కొనసాగిస్తున్నాయి. డ్రగ్స్ సరఫరా వెనుక ఉన్న అంతర్జాతీయ నెట్‌వర్క్, ఆర్థిక లావాదేవీలు, భారత్‌లోని సంబంధాలపై లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. సముద్ర మార్గం ద్వారా దేశంలోకి మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు భద్రతా సంస్థలు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నాయని అధికారులు తెలిపారు. గత ఐదేళ్లలో ఇండియన్ కోస్ట్ గార్డ్, గుజరాత్ ఏటీఎస్ కలిసి నిర్వహించిన యాంటీ నార్కోటిక్స్ ఆపరేషన్‌లలో ఇది 15వ విజయవంతమైన ఆపరేషన్ అని అధికారులు వెల్లడించారు.

అసోంలో 'ఉమ్మడి పౌర స్మృతి?' బిల్లుకు ఆమోదం

- గిరిజనులకు మాత్రం మినహాయింపు

టిమీడియా ,మే 27, ఢిల్లీ బ్యూరో : అసోం అసెంబ్లీ బుధవారం 'ఉమ్మడి పౌర స్మృతి (యూసీసీ) బిల్లు'ను ఆమోదించింది. ఈ బిల్లును సెలెక్ట్ కమిటీ పరిశీలన కోసం పంపాలని విపక్షాలు డిమాండ్ చేసినప్పటికీ హిమంత బిశ్వ శర్మ ప్రభుత్వం అందుకు అంగీకరించలేదు. మతంతో సంబంధం లేకుండా పెళ్లి, విడాకులు, వారసత్వం, సహజీవనం వంటి వ్యక్తిగత విషయాలపై అందరికీ ఒకే రకమైన చట్టాలను తీసుకురావాలనే లక్ష్యంతో అసోం ప్రభుత్వం సోమవారం ఈ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. ఈ బిల్లు ద్వారా బహుభార్యత్వాన్ని నిషేధించాలని, సహజీవనం రిజిస్ట్రేషన్?ను తప్పనిసరి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఈ బిల్లు అసోంలో నివసించే ఏ షెడ్యూల్? తెగలకు (ఎస్?టీ)లకు వర్తించదు.

అలా చేస్తే జైలు శిక్ష!

యూసీసీ ప్రకారం, ఒకరి కంటే ఎక్కువ మందిని పెళ్లి చేసుకుంటే ఏడేళ్ల జైలు శిక్ష విధిస్తారు. సహజీవనం చేసే జంటలు తమ బంధాన్ని రిజిస్ట్రేషన్? చేసుకోకపోతే 3 నెలల జైలు శిక్ష విధిస్తారు.

జవహర్?లాల్ నెహ్రూనే యూసీసీ కావాలన్నారు

ఈ బిల్లు ఆమోదం పొందడానికి కొద్ది సేపటి ముందు అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ కీలక వ్యాఖ్యలు చేశారు. 1925లోనే పౌర ఉమ్మడి స్మృతిని మొదటిసారిగా సమర్థించ

ఇందిరమ్మ జీవిత బీమా పథకం

-ఇంటింటి సర్వే

టిమీడియా ,మే 27, హైదరాబాద్ బ్యూరో : రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ జీవిత బీమా పథకం అమలుకు ఇంటింటి సర్వే చేయాలని మంత్రివర్గ ఉపసంఘం ఆదేశించింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకం వర్తింపజేయాలన్నదే ప్రభుత్వ సంకల్పమని మంత్రులు పేర్కొన్నారు. ప్రతి ఇంటికి సంబంధించిన సమగ్ర సమాచారం సేకరించాలని ఉపసంఘం సూచించింది. అర్హుల ఎంపిక కోసం ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయాలని తెలిపింది. పథకం ప్రయోజనాల సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపింది.

లోగో రూపొందించాలని నిర్ణయం

ఈ బీమా పథకానికి ఒక విశిష్టమైన లోగో రూపొందించాలని నిర్ణయించింది. సర్వే పూర్తయిన ప్రతి ఇంటికీ ఈ లోగోతో స్టిక్కర్లను అతికించాలని సూచించింది. ఈ నేపథ్యంలో అన్ని శాఖలు తమ సమగ్ర కార్యాచరణ ప్రణాళికలను వెంటనే సమర్పించాలని కోరింది. మంగళవారం సచివాలయంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన ఉపసంఘం సమావేశం జరిగింది. ఈ మంత్రులు ఉత్తమ్?కుమార్?రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్?రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్?బాబు పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో ఇప్పటివరకు నిర్వహించిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల వివరాలను ఉపసంఘం సమీక్షించింది. ఈ మేరకు భట్టి మాట్లాడుతూ ఇంటింటి సర్వేతో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా అమలు చేయాలి. రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 90 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం అయింది. ఈ కార్యక్రమ ముగింపు వేడుకలను జూన్? 2 నుంచి 12 వరకు ఘనంగా నిర్వహించాలి. రాబోయే రోజుల్లో ప్రజాభాగస్వామ్యంతో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలి అని చెప్పారు.

సమావేశంలో జూన్? 2 నుంచి 12 వరకు నిర్వహించాల్సిన కార్యక్రమాలపై మంత్రులు చర్చించారు. రోడ్డు భద్రత, పర్యావరణ వారోత్సవం, మాదవ ద్రవ్యాలపై వ్యతిరేక ప్రచారం, గృహ నిర్మాణం, మహిళ-శిశు రక్షణ, పర్యాటక ప్రోత్సాహం, పట్టణాభివృద్ధి, అభివృద్ధి కార్యాక్రమాలకు శంకుస్థాపనలు, హరిత ఇంధన ప్రాజెక్టులు, ప్రారంభోత్సవాలను నిర్వహించాలని నిర్దేశం చేశారు. ఎలాంటి లోపాలు లేకుండా, అన్నిశాఖలు సమన్వయంతో పని చేయాలని మంత్రులు స్పష్టం చేశారు.

జూన్? 2 నుంచి ఇందిరమ్మ బీమా పథకం

ప్రతి కుటుంబానికి బీమా రూపంలో భద్రత కల్పించేందుకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం జూన్? 2 నుంచి ప్రవేశ పెట్టనుంది. గతంలో తెలంగాణ ప్రభుత్వ వార్షిక బడ్జెట్?లో కీలక ప్రకటన చేసింది. సామాజిక అంతరాలతో సంబంధం లేకుండా రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షలతో జీవితా బీమా పథకం ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించింది. సగటు కుటుంబంలో నలుగురు సభ్యులు ఉండటం సహజం. కానీ అందులో ఒక్కరికే జీవిత బీమా పాలసీ ఉంటే దాని క్లెయిమ్? ద్వారా కుటుంబం మొత్తానికి భరోసా లభిస్తుందా? అనేది చాలా మందికి ఉండే సందేహం. అయితే ఎలాంటి సమస్య రాకుండా ఉండేందుకు ఒకటికంటే ఎక్కువ పాలసీలు తీసుకోవచ్చా? తీసుకుంటే వాటి నిర్వహణ ఎలా ఉండాలి అనే విషయంలో నిపుణులు సూచనలు మీ కోసం.

రెండు పాలసీలు వర్తిస్తాయా?

వయసు పెరిగే కొద్దీ బాధ్యతలు పెరుగుతాయి. ఒక వ్యక్తికి 30 సంవత్సరాల వయసు ఉన్నప్పుడు పరిమిత హామీ మొత్తంలో కూడిన ఒక జీవిత బీమా పాలసీ సరిపోవచ్చు. అదే వ్యక్తి 50 సంవత్సరాల వయసుకు చేరేసరికి కుటుంబానికి మూలధారం కావచ్చు. సాధారణంగా చిన్న కుటుంబాలలో నలుగురు సభ్యులుంటారు. వీరితో పాటు సీనియర్? సిటిజన్లు అయిన తల్లిదండ్రులను బాధ్యతలు చూడాలి. అలాంటప్పుడు ఉన్న బీమా పాలసీ అదనపు ఖర్చులకు సరిపోతుందా? కుటుంబ ఆర్థిక రక్షణకు, కుటుంబ సభ్యుల అవసరాలు తీర్చేందుకు ఒక పాలసీ సరిపోదనుకుంటే అవసరానికి తగినట్లు సమయానుసారం అదనపు పాలసీలను కొనుగోలు చేయవచ్చా? ఒకవేళ కొనుగోలు చేస్తే పాలసీలన్నింటిని ఎలా నిర్వహించాలి? అనే ప్రశ్నలు తలెత్తుతాయి.రెండు లేదా అంతకంటే ఎక్కువ జీవిత బీమా పాలసీలను క్లెయిమ్? చేసుకోవడం సాధ్యమే. ఇది పాలసీదారుడు బీమా అవసరాలు, ఏ ప్లాన్? కొనుగోలు చేశారు అనే అంశాలపై ఆధారపడి ఉంటుంది. అదే విధంగా పాలసీదారులకు ఎంత వరకు బీమా అందించవచ్చు అనే విషయమై బీమా సంస్థలకు కూడా నిర్దిష్ట మార్గదర్శకాలు ఉన్నాయి. పాలసీ కొనుగోలు చేసిన వ్యక్తి ఆదాయం, వయసు, ప్రీమియం చెల్లింపులు సామర్థ్యం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఎంత మొత్తం హామీగా ఇవ్వచ్చు అనేది బీమా సంస్థలు నిర్ణయిస్తాయి. ఏదేమైన ఒక వ్యక్తి రెండో పాలసీ కొనుగోలు చేయాలనుకుంటే, రెండు పాలసీల గురించి బీమా సంస్థకు సమాచారం ఇవ్వాలి. అంతేకాదు ఈ విధంగా రెండో జీవిత బీమా పాలసీని ఎందుకు ఎంచుకుంటున్నారో పేర్కొనాలి.

చెరువు భూములకు అండగా హైడ్రా

- **ఒక్కరోజే రూ.4వేల కోట్ల భూములకు భద్రత**

టిమీడియా ,మే 27, హైదరాబాద్ బ్యూరో : హైదరాబాద్‌లోని చెరువుల భూములు అక్రమార్కులకు చిక్కకుండా హైడ్రా మరింత కఠినంగా వ్యవహరిస్తోంది. నిన్న ఒక్క రోజే రెండు వేరువేరు ప్రాంతాల్లో భారీ ఆపరేషన్లు నిర్వహించి 34 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడింది. ఆ భూముల విలువ సుమారు రూ.4 వేల కోట్లకుపైగా ఉంటుందని అంచనా వేసిన హైడ్రా వాటి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి అక్రమార్కులకు చెక్ పెట్టింది.

కన్నెర్ర జేసిన హైడ్రా

హైదరాబాద్ నగర శివారులో చెరువుల కబ్జాలపై హైడ్రా మరోసారి కన్నెర్ర జేసింది. అక్రమార్కుల చేతుల్లో చిక్కి కుంచించుకుపోతున్న రెండు చెరువులను హైడ్రా రక్షించింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖానామెట్?లో కబ్జాదారులు మాయం చేసిన 6.05 ఎకరాల ఈదులకుంట జాడను గుర్తించి ఆ పక్కనే ఉన్న 5.16 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జాల చెర నుంచి విడిపించింది. గండిపేట మండలంలోని కోకాపేటలో కొత్త చెరువు మధ్య లోంచి బండ్ నిర్మించి ఎగువ ప్రాంతాన్ని కబ్జా చేయాలకున్న రియల్టర్ల ప్రయత్నాలకు చెక్ పెట్టింది. కొత్త చెరువు పరిధిలోని మొత్తం 22 ఎకరాల భూమిని హైడ్రా కాపాడింది. ఈ మొత్తం 34 ఎకరాల భూములను రక్షించినట్లు తెలిపిన హైడ్రా వాటి విలువ సుమారు రూ.4 వేల కోట్ల వరకు ఉంటుందని అంచనా వేసింది. అక్రమార్కుల ఆగడాలపై ఉక్కుపాదం మోపి ఆ భూముల చుట్టూ ఫెన్సింగ్ వేసింది.

చెరువు రూపురేఖలు మార్చేసి

ఐటీ కారిడార్‌లోని మాదాపూర్‌లో చెరువును మాయం చేయాలనే కబ్జాదారుల ప్రయత్నాలను హైడ్రా అడ్డుకుంది. ఖానామెట్ సర్వే నంబరు 7లో ఈదులకుంటను కబ్జాల చెర నుంచి విడిపించింది. శిల్పారామం ఎదురుగా ఉన్న తమ్మిడికుంట నిండితే వరద కాలువ ద్వారా ఈదులకుంటకు నీరు చేరేది. ఆ కాలువను డైవర్ట్ చేయడంతో ఈదులకుంటకు వరద చేరకుండా చేశారు. చెరువు రూపురేఖలు మార్చేసి హద్దులు చెరిపేసిన ఓ భారీ నిర్మాణ సంస్థ అక్కడ భవన నిర్మాణాలు చేపట్టాలనుకుంటున్న సమయంలో స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. తమ్మిడికుంట - ఈదులకుంట- సున్నం చెరువులుగా గొలుసుకట్టుగా ఉన్న వాటిలో ఈదులకుంట మాయమవుతోందని ఫిర్యాదులో పేర్కొన్నారు.

చెరువు హద్దులు నిర్ధారించి ఫెన్సింగ్

దానిపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో కూడా కేసు నమోదయ్యింది. స్థానికుల ఫిర్యాదులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన హైడ్రా అక్కడ చెరువు ఆనవాళ్లు కనిపించాయి. గ్రామ, రెవెన్యూ రికార్డుల మేరకు 6.05 ఎకరాల చెరువు ఉన్నట్టు నిర్ధారించింది. ఇదే విషయాన్ని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ శాటిలైట్ చిత్రాలు కూడా నిర్ధారించాయి. దీంతో చెరువు హద్దులు నిర్ధారించి ఫెన్సింగ్ వేసింది. 6.05 ఎకరాల ఈదులకుంటకు తోడు ఆ పక్కనే సర్వే నెంబరు 11/37లో ఉన్న 5.16 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. మాదాపూర్ లో మొత్తం 11.21 ఎకరాల భూమిని కాపాడినట్లు పేర్కొన్న హైడ్రా ఆ భూముల విలువ దాదాపు రూ.1800 కోట్లు ఉంటుందని తెలిపింది.

చెరువును ఆక్రమించి నిర్మాణాల్న

శివారు ప్రాంతాల్లో కోట్లు కురిపిస్తోన్న కోకాపేటలో కొత్తచెరువు కబ్జాకు గురైంది. చెరువు ఎఫ్?టీఎల్? పరిధి 72 ఎకరాలు కాగా అభివృద్ధి మాటున చెరువు మధ్య లోంచి కట్టి ఎగువన ఉన్న 20 ఎకరాలకు పైగా భూమిని కొంత మంది రియల్టర్లు కబ్జా చేశారు. ఫెన్సింగ్ వేసి కొందరు, రేకుల ప్రహరీలతో మరికొందరు ఆక్రమణలకు పాల్పడ్డారు. వారి కబ్జాలకు చెరువు మధ్యలో నుంచి నిర్మించిన కట్ట ఆసరాగా మారింది. మరోవైపు గోల్డ్ ఫిష్ విల్లాలను నిర్మించిన రియల్టర్ కబ్జాలకు పాల్పడ్డాడు. తన పరిధి వరకు విల్లాలు నిర్మించి ఓపెన్ ఏరియాగా చెరువు ఎఫ్?టీఎల్? పరిధిని వినియోగించారు.చెరువులో మట్టి పోసి ఏకంగా బాస్కెట్ బాల్, వాలీబాల్ కోర్టులను నిర్మించారు. పిల్లల ప్లే ఏరియాను చెరువు పరిధిలోనే ఏర్పాటు చేశారు. ఇలా 1.09 ఎకరాల మేర చెరువును ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను హైడ్రా తొలగించింది. చెరువు హద్దులను నిర్ధారించి ఆక్రమణలను తొలగించి ఫెన్సింగ్ వేసింది. అలాగే చెరువు ఎగువ భాగంలో 20 ఎకరాలకు పైగా ఆక్రమణలను తొలగించి హద్దులు నిర్ణయించింది. భవిష్యత్తులో కబ్జాలకు అవకాశం లేకుండా హైడ్రా ఫెన్సింగ్ వేసింది. ఆ భూముల విలువ రూ.2, 200 కోట్లు ఉంటుందని హైడ్రా పేర్కొంది.

కబ్జాదారుల చేతుల్లో చిక్కిన చెరువులను విడిపిస్తూ

సర్కారు ఆదేశాలతో ఓ వైపు చెరువులను పునరుద్ధరిస్తోన్న హైడ్రా మరోవైపు కబ్జాదారుల చేతుల్లో చిక్కిన చెరువులను విడిపిస్తూ వాటికి ప్రాణం పోస్తుంది. నగర నలమూలల నుంచి వస్తున్న ఫిర్యాదులను నిశితంగా పరిశీలిస్తోన్న హైడ్రా క్షేత్రస్థాయిలో అధ్యయనం చేస్తూ సమగ్రమైన ఆధారాలతో చెరువుల భూములను రక్షిస్తూ వాటి మనుగడ కోసం కృషి చేస్తోంది.

కుమార్తెపై అత్యాచారం

-ప్రియుడికి సహకరించిన తల్లి

టిమీడియా ,మే 27, ప్రొద్దుటూరు : సొంత కూతురిపై అఘాయిత్యానికి తల్లే సహకరించింది. బాలికపై కన్నేసిన ప్రియుడి వద్దకు బలవంతంగా తీసుకెళ్లిందా తల్లి. ఈ దారుణ ఘటన రెండు నెలల కిందట చోటుచేసుకోగా బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రొద్దుటూరులో ఈ దారుణం చోటు చేసుకుంది. సీఐ రామాంజనేయుడు కథనం మేరకు..వైఎస్ఆర్ కడప జిల్లాలోని ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన వ్యక్తితో పులివెందులకు చెందిన మహిళ వాసుకి (పేరు మార్చం)తో 2010లో వివాహం జరిగింది. వీరికి కుమార్తె, కుమారుడు సంతానం. భర్త 2017లో కువైట్ వెళ్లగా.. అప్పటి నుంచి ఇద్దరు పిల్లలతో కలిసి వాసుకి పులివెందులలో అద్దె ఇంట్లో నివాసం ఉంటోంది. ఈ క్రమంలో వాసుకికి పులివెందులకు చెందిన నవకిషోర్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. అదికాస్తా వివాహేతర సంబంధంకి దారి తీసింది. వీరి సంబంధం భర్తకు తెలియడంతో గొడవలు జరిగాయి. దీంతో గతేడాది దంపతులు విడిపోయి విడిగా జీవిస్తున్నారు. భర్తతో విడిపోయిన తర్వాత నుంచి వాసుకి ఇద్దరు పిల్లలతో పులివెందులలో నివసిస్తుంది. అయితే వాసుకి కుమార్తెపై కన్నేసిన నవకిషోర్ తరచూ ఆమెతో అసభ్యకరంగా ప్రవర్తించేవాడు. ఆ విషయం కుమార్తె తల్లి వాసుకికి చెప్పడంతో బయటికి చెబితే చంపేస్తామని బెదిరించింది.అసలు విషయం తెలుసుకున్న వాసుకి ప్రియుడు నవకిషోర్‌కి బుద్ధిచెప్పడానికి బదులు మరింత సహకరించింది. ఈ క్రమంలో రెండు నెలల కిందట తన కుమార్తెను స్వయంగా నవకిషోర్ ఉన్న గదికి బలవంతంగా తీసుకెళ్లింది. అక్కడ అతడు బాలికపై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. బాలిక గట్టిగా కేకలు వేయడంతో ఎలాగోలా తప్పించుకుని ప్రొద్దుటూరులోని తండ్రికి విషయం తెలిపింది. అయితే బాలిక తల్లి వాసుకి, అమ్మమ్మ, నవకిషోర్ చెల్లి స్వాతి మే 24న ప్రొద్దుటూరులోని బాలిక వద్దకు చేరుకుని తమతోపాటు రావాలని ఇంటిపై రాళ్లతో దాడి చేశారు. బాలిక తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. నవకిషోర్, అతని చెల్లి స్వాతి, బాలిక తల్లి వాసుకి, అమ్మమ్మపై కేసు నమోదు చేశారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.

లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు

- 'అక్టోబరు 7' సూత్రధారి హతం

టిమీడియా ,మే 27, ఢిల్లీ బ్యూరో : హమాస్ అక్టోబర్ 7న జరిపిన దాడిలో పాల్గొన్న కీలక నేతల వేటను ఇజ్రాయెల్? వేగవంతం చేసింది. అందులో భాగంగా ఇప్పుడు లెబనాన్‌లో హెజ్బొల్లాపై కూడా దాడులను చేసింది. అక్టోబర్ 7 నాటి మారణకాండకు సూత్రధారుల్లో ఒకరిగా భావిస్తున్న మహమ్మద్ ఒడెహ్‌ను వైమానిక దాడిలో హతమార్చినట్లు ఐడీఎఫ్ ప్రకటించింది. అదే సమయంలో దక్షిణ లెబనాన్‌లో వరుస వైమానిక దాడులతో హెజ్బొల్లా స్థావరాలను లక్ష్యంగా చేసుకుంది. గాజా నుంచి లెబనాన్ వరకు ఇజ్రాయెల్ సైనిక చర్యలు మిడిల్ ఈస్ట్‌లో ఉద్రిక్తతలను మరింత పెంచుతున్నాయి.

ఒక్కొక్కరిగా మట్టుబెట్టే దిశగా ఆపరేషన్లు

2023 అక్టోబర్ 7న హమాస్ జరిపిన దాడుల్లో పాల్గొన్న వారిని ఒక్కొక్కరిగా మట్టుబెడతామని ప్రకటించిన ఇజ్రాయెల్, ఆ దిశగా ప్రత్యేక ఆపరేషన్లు కొనసాగిస్తోంది. ఈ క్రమంలో హమాస్ సైనిక విభాగానికి కొత్త చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించిన మహమ్మద్ ఒడెహ్‌ను గాజాలో జరిగిన వైమానిక దాడిలో హతమార్చినట్లు ఇజ్రాయెల్ రక్షణ దళాలు వెల్లడించాయి. ప్రధాని బెంజమిన్? నెతన్యాహు, రక్షణ మంత్రి కట్జ్ ఆదేశాల మేరకే ఈ ఆపరేషన్ చేపట్టినట్లు తెలిపాయి. అక్టోబర్ 7 దాడుల సమయంలో హమాస్ ఇంటెలిజెన్స్ విభాగానికి అధిపతిగా ఉన్న ఒడెహ్, ఆ దాడుల ప్రణాళికలో కీలక పాత్ర పోషించినట్లు ఇజ్రాయెల్ ఆరోపిస్తోంది. ఇటీవల ఐడీఎఫ్ దాడిలో హమాస్ టాప్ కమాండర్ ఎజ్జెదిన్ అల్ హద్దాద్ మరణించగా, ఆయన స్థానంలో వారం క్రితమే ఒడెహ్ నియమితుడైనట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే అతడిని లక్ష్యంగా చేసుకుని దాడి జరిపినట్లు తెలుస్తోంది.

హమాస్ కీలక నేతలే లక్ష్యంగా దాడులు

మంగళవారం రాత్రి గాజా నగరంపై జరిగిన వైమానిక దాడుల్లో ముగ్గురు మరణించగా మరో 12 మంది గాయపడ్డారు. మృతుల్లో ఒడెహ్ కూడా ఉన్నట్లు ఇజ్రాయెల్ అధికార వర్గాలు తెలిపాయి. ఒడెహ్ మరణాన్ని నెతన్యాహు అధికారికంగా ధ్రువీకరిస్తూ "అక్టోబర్ 7 మారణకాండలో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ మట్టుపెడతాం" అంటూ ఎక్స్ వేదికగా హెచ్చరించారు. అయితే, ఈ ఘటనపై హమాస్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. 2023 అక్టోబర్ 7న హమాస్ జరిపిన దాడుల్లో సుమారు 1,200 మందికి పైగా మరణించగా, 251 మందిని బందీలుగా తీసుకుని గాజాకు తరలించింది. ఈ ఘటన తర్వాత హమాస్ కీలక నేతలను లక్ష్యంగా చేసుకునే ఇజ్రాయెల్ ఈ వరుస దాడులను కొనసాగిస్తోంది.

కాల్పుల విరమణ అమల్లో ఉన్నప్పటికీ దాడులు

మరోవైపు కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నప్పటికీ లెబనాన్‌పై కూడా ఇజ్రాయెల్ దాడులు ఆగడం లేదు. హెజ్బొల్లా స్థావరాలే లక్ష్యంగా మంగళవారం భారీ ఎత్తున వైమానిక దాడులు నిర్వహించింది. దక్షిణ లెబనాన్‌లోని బుర్జ్ రహల్, ఫ్రీఫా, అస్-సవానా, కబ్రీఖా ప్రాంతాలపై వరుస దాడులు జరిగినట్లు అంతర్జాతీయ మీడియా వెల్లడించింది. టైర్ జిల్లాలోని కత్తరియాత్ అల్-రుజ్ ప్రాంతంలో కూడా భారీ పేలుళ్లు సంభవించినట్లు సమాచారం. లెబనాన్ ఆరోగ్యశాఖ వివరాల ప్రకారం, మంగళవారం జరిగిన దాడుల్లో 31 మంది మరణించగా, మరో 40 మంది గాయపడ్డారు. మష్ఘరా గ్రామంపై జరిగిన ఒక దాడిలోనే 12 మంది ప్రాణాలు కోల్పోయినట్లు లెబనాన్ నేషనల్ న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది. దీనికి ప్రతిగా హెజ్బొల్లా కూడా రాకెట్లు, డ్రోన్లు, ఫిరంగులతో ఇజ్రాయెల్ దళాలపై ఎదురుదాడులు చేసినట్లు ప్రకటించింది.

సైన్యానికి నెతన్యాహు ఆదేశాలు

హెజ్బొల్లాపై మరింత కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివారం సైన్యానికి ఆదేశాలు ఇచ్చినట్లు నెతన్యాహు వెల్లడించారు. ఇటీవల హెజ్బొల్లా యుద్ధం జరుగుతున్న సమయంలో 600 మందికి పైగా ఉగ్రవాదులను హతమార్చామని నెతన్యాహు ఒక వీడియో ప్రకటనలో తెలిపారు. " అయినా మేం వెనుకడుగు వేయడం లేదు. ఇంకా యుద్ధంలోనే ఉన్నాం. ఇకపై మరింత దూకుడుగా ముందుకెళ్లాలని సైన్యాన్నికి ఆదేశించాను" అని నెతన్యాహు తెలిపారు.

సరిహద్దుల పరిధిలో అక్రమ నిర్మాణాలు కూల్చేయాలి

-జిల్లాల కలెక్టర్లకు బాధ్యతలు : కేంద్ర హోంశాఖ

టిమీడియా ,మే 27, ఢిల్లీ బ్యూరో : దేశ సరిహద్దులకు 15 కిలోమీటర్ల పరిధిలో ఉన్న అక్రమ నిర్మాణాలన్నీ కూల్చివేయాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధికారులను ఆదేశించారు. ఈ అంశంలో రాజీలేని విధానాన్ని అమలు చేయాలన్నారు. రాజస్థాన్‌లోని భారత్-పాక్ సరిహద్దు జిల్లాల్లో భద్రతా పరిస్థితులపై అమిత్ షా ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. దీనికి రాజస్థాన్ సీఎం భజన్‌లాల్ శర్మతో పాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. సరిహద్దు ప్రాంతాల్లో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ఆయా జిల్లా కలెక్టర్లకు అదనపు బాధ్యతలను అప్పగిస్తూ కేంద్ర హోంశాఖ ఆదేశాలు జారీ చేసింది.

'వైబ్రెంట్ విలేజెస్ ప్రోగ్రామ్'

అలాగే సరిహద్దు ప్రాంతాల్లోని అన్ని బ్యాంకింగ్ లావాదేవీల్లో చట్టపరమైన, ఆర్థికపరమైన నిబంధనల అమలును పర్యవేక్షించాలని కేంద్ర హోంశాఖ పేర్కొంది. పెద్ద పెద్ద వ్యాపార సంస్థలను తనిఖీ చేసి, వాటికి అందుతున్న నిధుల మూలాలను పరిశీలించాలని తెలిపింది. మ్యూల్ అకౌంట్లు, నకిలీ కంపెనీ కార్యకలాపాలను ఎప్పటికప్పుడు ట్రాక్ చేస్తూ ఉండాలని సూచించింది. నకిలీ ఆధార్ కార్డులను గుర్తించడంతో పాటు సరిహద్దుల గుండా జరిగే స్మగ్లింగ్‌ను పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్లను హోంశాఖ ఆదేశించింది. సరిహద్దు జిల్లాల్లో జరుగుతున్న నేరాలు, డ్రగ్స్ మహమ్మారి వెనుక ఉన్న నెట్‌వర్క్‌లపై లోతైన అధ్యయనం చేయాలని సూచించింది. ఈ సమస్యలు మళ్లీ తలెత్తకుండా శాశ్వత పరిష్కారాలను అన్వేషించాలని స్పష్టం చేసింది. సరిహద్దు జిల్లాల జనాభాకు మద్దతుగా నిలవడానికి, మౌలిక సదుపాయాల కొరతను తీర్చడానికి వైబ్రెంట్ విలేజెస్ ప్రోగ్రామ్‌ను విజయవంతంగా అమలు చేయాలని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ తన ప్రకటనలో తెలిపింది.

360-డిగ్రీల భద్రతా కవచానికి ఏర్పాటు

ప్రతి సరిహద్దు జిల్లాకు పౌరులు, ప్రభుత్వ యంత్రాంగం, భద్రతా సంస్థలతో కూడిన 360-డిగ్రీల భద్రతా కవచాన్ని ఏర్పాటు చేయాలని అమిత్? షా చెప్పారు. ముఖ్యంగా అంతర్గత సరిహద్దులకు 15 కిలోమీటర్ల పరిధిలో అక్రమ నిర్మాణాలపై జీరో టాలరెన్స్ విధానాన్ని కఠినంగా అమలు చేయాలని, అటువంటి నిర్మాణాలన్నింటినీ కూల్చివేయాలని హోం మంత్రి పిలుపునిచ్చారు. చొరబాట్లు, మాదకద్రవ్యాల స్మగ్లింగ్, ఆక్రమణలు, ఉగ్రవాదానికి నిధులు సమకూర్చడం, ఇతర సరిహద్దు నేరాల వంటి సమస్యలను పరిష్కరించడానికి బీఎస్ఎఫ్, సీబీడీటీ, ఎన్‌సీబీ, ప్రభుత్వ యంత్రాంగం భాగస్వామ్యంతో సరిహద్దు నిర్వహణకు సమన్వయ విధానం అవసరమన్నారు. ఈ సమావేశంలో సరిహద్దు గ్రామాల్లో అన్ని ప్రభుత్వ పథకాలు నూటికి నూరు శాతం అందేలా చూడాలని అమిత్? షా ఆదేశించారు. అలాగే సైబర్ నేరాలను ఎదుర్కోవడానికి '1930' కాల్ సెంటర్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ అంశాలపై రెండు నెలల తర్వాత తిరిగి సమీక్ష, అభిప్రాయ సేకరణ చేపడుతారని తెలిపారు. అంతేకాకుండా జిల్లాలు ఫలిత ఆధారిత చర్యలను నిర్ధారించుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.అక్రమ వలసల ప్రభావం ఇప్పుడు కేవలం సరిహద్దు ప్రాంతాలకే పరిమితం కాలేదని కేంద్ర హోంశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. వాటి ప్రభావం పట్టణ కేంద్రాలు, పారిశ్రామిక కారిడార్లు, గిరిజన ప్రాంతాలు, ఇతర సామాజికంగా, ఆర్థికంగా సున్నితమైన ప్రాంతాల వరకు విస్తరించిందని ఒక ప్రభుత్వ నోటిఫికేషన్ పేర్కొంది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ ప్రకాష్ ప్రభాకర్ నవోలేకర్ నేతృత్వంలో జనాభా మార్పులపై ఉన్నత స్థాయి కమిటీ (హెచ్ఎల్‌సిడిసి) ఏర్పాటు చేసింది. దిల్లీ కేంద్రంగా పనిచేసే ఈ కమిటీలో సెన్సస్ కమిషనర్‌తో పాటు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దుర్గా శంకర్ మిశ్రా, మాజీ ఐపీఎస్ అధికారి బాలాజీ శ్రీవాస్తవ, డాక్టర్ షమికా రవి సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ ఏడాదిలోగా తన నివేదికను సమర్పిస్తుంది. హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, జాయింట్ సెక్రటరీ (విదేశీయులు-1) ఈ కమిటీకి సభ్య కార్యదర్శిగా వ్యవహరిస్తారని అమిత్? షా చెప్పారు.

అకాల వర్షాలతో తెలంగాణ సర్కార్ అలర్ట్

- **సీఎం రేవంత్‌రెడ్డి కీలక సూచనలు**

టిమీడియా ,మే 27, హైదరాబాద్ బ్యూరో : వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో భారీ వర్షాలు, బలమైన ఈదురుగాలులపై అలర్ట్‌గా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ప్రత్యేకంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అదనపు ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చూడాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు.

టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలి..

కల్లాల్లో నిల్వ ఉంచిన ధాన్యం వర్షానికి తడవకుండా అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సీఎం సూచించారు. ఇప్పటికే కొనుగోళ్లు పూర్తయిన కేంద్రాల నుంచి టార్పాలిన్లను ఇతర అవసరమైన ప్రాంతాలకు తరలించాలని పేర్కొన్నారు. రైతుల ధాన్యం భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు స్పష్టం చేశారు. అలాగే వాతావరణ కేంద్రం బలమైన ఈదురుగాలుల హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో అధికారులు వెంటనే స్పందించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు అవసరం లేకుండా బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

జూన్2 తర్వాత భూముల రిజిస్ట్రేషన్ ధరల పెంపు

- **హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో**

టిమీడియా ,మే 27, హైదరాబాద్ బ్యూరో : రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ మార్కెట్ విలువల సవరణ జూన్ 2వ తేదీ తర్వాత ప్రభుత్వం ఎప్పుడైనా అమలు చేసే అవకాశం ఉంది. ఇప్పటికే సవరించిన విలువలకు చెందిన ఆయా మార్కెట్ రివిజ